మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 23-07-2025 | సంపుటి : 14 | సంచిక :47 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 23-07-2025 | Volume :14 | Issue:47 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాని మోదీ కీలక ట్వీట్





ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. తక్షణమే అమల్లోకి వస్తుందని రాజ్యసభలో ఘన్‌శ్యామ్ తివారీ ప్రకటన చేశారు. ఉపరాష్ట్రపతి రాజీనామాపై హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. అనారోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్‌ఖడ్ లేఖలో వివరించారు. ధన?డ్ రాజీనామా అనంతరం.. దానిని ఆమోదించినట్లు రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం ప్రకటించింది. ఇదిలాఉంటే.. విదేశీ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై ఎక్స్ వేదికగా స్పందించారు. వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి ఎనలేని సేవలు అందించారంటూ ప్రధాని మోదీ ఆయన్ను ప్రశంసించారు. జగదీప్ ధన్‌ఖడ్ ఆరోగ్యంగా ఉండాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. "జగదీప్ ధంఖర్ కి భారత ఉపరాష్ట్రపతిగా సహా వివిధ హోదాల్లో మన దేశానికి సేవ చేయడానికి అనేక అవకాశాలు లభించాయి. ఆయనకు మంచి ఆరోగ్యం చేకూరాలని కోరుకుంటున్నాను" అని ప్రధానమంత్రి మోదీ ఎక్స్ వేదికగా.. హిందీ, ఆంగ్ల భాషలలో పోస్ట్ చేసిన సందేశంలో పేర్కొన్నారు. కాగా.. సోమవారం సాయంత్రం ధంఖర్ ఆకస్మిక రాజీనామా రాజకీయ వర్గాల్లో ఊహాగానాలకు దారితీసింది. 74 ఏళ్ల ధన?డ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో, వైద్య సలహాకు అనుగుణంగా "ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడానికి" తక్షణమే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

2లో

# నిర్లక్ష్యంగా ఉంటే వేటే...



## సరికొత్త దారిలో సీఎం రేవంత్ రెడ్డి..

రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగం, పాలనపై పట్టుసాధించేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త దారిలో వెళ్తున్నారు. జిల్లా కలెక్టర్‌ల నుంచి రోజువారీ వర్క్ రిపోర్ట్ అడుగుతున్నారు. వర్షాలు కురుస్తున్న వేళ పరిపాలన, జనజీవన ఇబ్బందులపై సర్కార్ దృష్టి సారించింది. వానలు, సీజనల్ వ్యాధులు, నీళ్లను ఒడిసిపట్టుకొని అవసరం మేర వినియోగించుకోవడం, యూరియా నిల్వలు, రేషన్ కార్డుల పంపిణీపై కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. సీఎంఓ నుంచి కలెక్టర్ల పనితీరుపై రోజువారీ మానిటరింగ్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలి..

యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఎరువుల కొరత ఉన్నట్లు కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని.. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు.

అప్పటివరకు రేషన్‌కార్డుల పంపిణీ ఈనెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్‌కార్డుల పంపిణీ చేయాలని ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

భారీ వర్షాల సమయంలో కలెక్టర్లు వెదర్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఆయా జిల్లాల్లో అధికారులను అలర్ట్ చేసి ప్రాణనష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం నివారించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ సూచించారు.

చర్యలు తప్పవు..

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులపై చర్యలు తప్పవని సమీక్షలో సీఎం హెచ్చరించడంతో పాటు, కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. సీఎం హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్రంలో పాలన యంత్రాంగంలో ఎలాంటి మార్పు వస్తుందే చూడాలి.

## టీ బీజేపీ చీఫ్ రామ్ చందర్‌రావుకి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్



హైదరాబాద్: బీజేపీ తెలంగాణ అధ్యక్షులు రామ్ చందర్‌రావుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామ్ చందర్ రావు భట్టికి పంపించిన లీగల్ నోటీస్‌లపై ఆయన స్పందించారు. లీగల్ నోటీస్‌లకు తాను భయపడేవాడిని కాదని.. ఆయన ఇచ్చిన నోటీస్‌లకు సమాధానం చెబుతానని తెలిపారు. ఇవాళ(మంగళవారం) తెలంగాణ సచివాలయంలో మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రామచందర్‌రావుకు దళిత బహుజనులంటే చిన్నచూపు ఉందని ధ్వజమెత్తారు. వారికి మేలుచేసే పనులకు అడ్డు తగలడం బీజేపీ అధ్యక్షుడికి బాగా అలవాటని మండిపడ్డారు మల్లు భట్టి విక్రమార్క. హెచ్‌సీయూ ఘటనలో ఆయన పాత్ర కూడా ఉందని అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లు మీరే చెప్పారు మీరే చేయాలని అనడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీలో తీర్మానం చేయాలని తాము అడగటం లేదని.. కేంద్రప్రభుత్వం చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని.. ఆయనకు ఈ విషయం సరిగా అర్థం కానట్లు ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ కులగణన, రిజర్వేషన్లు దేశానికి దశ దిశ చూపుతాయని ఉద్ఘాటించారు. బీసీ సర్వే మొదలు పెట్టినప్పుడు కొంతమంది అవసరం లేదన్నారని.. ఇప్పుడు దేశవ్యాప్తంగా కులగణన సర్వే నిదర్శనంగా నిలిచిందని నొక్కిచెప్పారు మల్లు భట్టి విక్రమార్క.గతంలో కుల గణన అవసరం లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్‌లో చెప్పారని గుర్తుచేశారు. తెలంగాణలో సర్వే జరిగాక దేశవ్యాప్తంగా జరపాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ సర్వేను సమర్థించారని ఉద్ఘాటించారు. తెలంగాణ బిల్లుపై గత కొన్ని రోజులుగా కేంద్ర హోం శాఖలో చర్చలో ఉందని తెలిపారు. బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదం పొందేలా తాము

2లో



## బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీ కుట్ర



హైదరాబాద్: కాంగ్రెస్ , బీజేపీ రెండు జాతీయ పార్టీలు బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఇవాళ(మంగళవారం) తెలుగు యూనివర్సిటీ వద్ద కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని చెప్పుకొచ్చారు ఎమ్మెల్సీ కవిత. తెలంగాణలో బీజేపీకి ఓట్లు రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికి 50 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లారని.. కానీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కెవిట్ పిటీషన్ వేసి, రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొచ్చి, చట్టబద్ధత కల్పించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

## ఎంపీ మల్లు రవి కీలక వ్యాఖ్యలు

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలపై మంచి స్పందన వస్తోందని, ఈ స్కీంలతో రాష్ట్ర ప్రభుత్వం పట్ల



2లో

## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల..

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఫలితాలను విద్యాశాఖ వెల్లడించింది. జూన్ 18 నుంచి 30 వరకు మొత్త 16 సెషన్స్ లో నిర్వహించిన పరీక్షకు 90,205 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్ 1,2 లను ఏడు భాషల్లో ఎగ్జామ్ నిర్వహించారు. టీజీ టెట్ 2025 ఫలితాల్లో 33.98శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద 30,649 మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్లు విద్యాశాఖ వెల్లడించింది. టెట్ ఫలితాలను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మంగళవారం ఆన్ లైన్ లో నేరుగా విడుదల చేశారు. పేపర్ 1 పరీక్షకు 47,224 మంది హాజరైతే.. 29,043 మంది పాస్ అయ్యారు. పేపర్ 2 లో మ్యాథ్స్ అండ్




సైన్స్ పేపర్ లో 48,998 మంది పరీక్ష రాస్తే 17,574 మంది క్వాలిఫై అయ్యారు. పేపర్ 2 లోని సోషల్ స్టడీస్ లో 41,207 మంది ఎగ్జామ్ రాస్తే 13,075 మంది ఉత్తీర్ణులయ్యారు.ముందుగా హాల్ టికెట్ నెంబర్ ను ఎంటర్ చేయండి..

2లో

## నగర వ్యాప్తంగా భారీ వర్షం..

హైదరాబాద్, జులై 22: మరికాసేపట్లో నగర వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. జీహెచ్‌ఎంసీ సహా నగర పరిసర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం కురవనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు.ముఖ్యంగా హైదరాబాద్ పరిధిలోని నార్సింగి, గండిపేట్, మణికొండ, ఖాజాగూడ, షేక్‌పేట్, టోలీచౌకి, ఆరంఘర్, మైలారదేవిపల్లి, గోల్కొండ, అత్తాపూర్, రాజేంద్రనగర్, బార్కాస్, శివరాంపల్లె, కాటేదాన్, చంద్రాయన పల్లె, కాటేదాన్, శంకరగుట్ట తదితర ప్రాంతాల్లో రెండు గంటల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు తెలిపారు. ఇక ఇతర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని చెప్పారు. రాత్రి సమయంలోనూ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని

2లో

## ఉపరాష్ట్రపతి రాజీనామాపై
# ప్రధాని మోదీ కీలక ట్వీట్

"ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడానికి, వైద్య సలహాలను పాటించడానికి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం, నేను భారత ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నాను" అని ధంఖర్ రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఆగస్టు 2022లో ధంఖర్ భారతదేశ 14వ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించారు.. ఆగస్టు 2027 వరకు ఐదేళ్ల పదవీకాలం కొనసాగుతారని భావించారు. ఈ క్రమంలోనే.. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభం రోజున రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# టీ బీజేపీ చీఫ్ రామ్ చందర్‌రావుకి భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్

మద్దతు కూడపెడుతున్నామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు, ఇండియా కూటమి సభ్యులను కలిసి మద్దతు అడగబోతున్నామని పేర్కొన్నారు మల్లు భట్టి విక్రమార్క. లోక్‌సభ, రాజ్యసభలో అందరినీ కలిసి మద్దతు అడుగుతామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి బృందంగా వెళ్తున్నామని వెల్లడించారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం కోసం ఎంపీలను కలిసి మద్దతు కోరుతామని చెప్పుకొచ్చారు. ఇండియా కూటమి, అధికార బీజేపీ ఎంపీలను సైతం కలిసి మద్దతు కోరుతామని అన్నారు. తమకు నమ్మకం ఉందని.. బీసీ బిల్లు ఆమోదం పొందుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# నగర వ్యాప్తంగా భారీ వర్షం..

అధికారులు అంచనా వేశారు. మరోవైపు సైబరాబాద్ పోలీసుల సైతం కీలక అడ్వైజరీ జారీ చేశారు. వాతావరణ సూచన దృష్ట్యా.. ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా, భద్రతా కారణాల దృష్ట్యా ఐటీ ఉద్యోగులు సాధ్యమైనంత వరకు ఇంటి నుంచే పని చేయాలని పోలీసులు సూచించారు. మరోవైపు.. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఇవాళ, రేపు భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఆకాశం మేఘావృతమై తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని చెప్పారు. అంతేకాదు.. నగరంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన తీవ్రమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.భారీ వర్ష సూచన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులు అలర్ట్ అయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అదే సమయంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులకు గురవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏవైనా సమస్యలుంటే.. జీహెచ్ఎంసీ హెల్ప్‌లైన్ నెంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు.

# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల..

ఆ తర్వాత పేపర్ ను ఎంచుకోండి..పుట్టిన తేదీని ఎంటర్ చేయండి..ఆ తర్వాత ఎంటర్ చేయగానే ఫలితాలు కనిపిస్తాయి.భవిష్యత్తు అవసరాల కోసం రిజల్ట్ కార్డ్ ను డౌన్‌లోడ్ చేసుకోండి..ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహిస్తామన్న ప్రభుత్వ హామీ మేరకు గతేడాది డిసెంబర్ లో టెట్ ఎగ్జామ్ నిర్వహించారు.. తిరిగి రెండో టెట్ ను జూన్ లోనే విద్యాశాఖ కండక్ట్ చేసింది. ఒక్కసారి టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు డీఎస్సీ రాసేందుకు ఎప్పటికీ అవకాశం ఉంటుంది. దీంతో అభ్యర్థులు కొత్తగా రాసే వారు ఎక్కువ మంది ఉంటున్నారు.

# ఎంపీ మల్లు రవి కీలక వ్యాఖ్యలు

ప్రజలు సానుకూలంగా ఉన్నారని రానున్న స్థానిక సంస్థలు,%+నవీజ% ఎన్నికల్లో విజయం తమదే అని ధీమా వ్యక్తం చేస్తుంది కాంగ్రెస్.. అన్ని వర్గాలకు లబ్ధి చేసే పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని ఈ ప్రభావంతో సర్పంచ్, లోకల్ బాడీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ మంచి ఫలితాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ ఎంపీ మల్లురవి. అధికారం ఇకరాదనే ఫ్రస్టేషన్ లో కేటీఆర్ పిచ్చోడిలా కీమాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. సీఎం అన్న విజ్ఞత వదిలి సీఎం రేవంత్ రెడ్డిపై స్థాయికి మించిన విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ విమర్శలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు మల్లు రవి. సీఎంపై రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అధిష్టానం పరిశీలిస్తోందన్నారు. సీఎం ఏ సందర్భంగా ఆ కామెంట్స్ చేసారో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలియదన్నారు. అయితే%ఔ% వ్యక్తిగత అభిప్రాయాలు ఉంటే అభిప్రాయాలు అధిష్టానం ముందు చెప్పాలని, అంతేకానీ బహిరంగంగా మాట్లాడటం పార్టీకి మంచిది కాదని హితవు పలికారు. ఇకపై కాంగ్రెస్ నేతలు సంయమనంతో మాట్లాడాలని పార్టీ నేతలకు సూచించారు.బిసి రిజర్వేషన్లు,కులగణన పై ఇందిరా భవన్ లో సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,ఇతర మంత్రి వర్గం జులై 24- 25 న ఢిల్లీ లో పర్యటించనున్నారు. లోక్ సభ, రాజ్య సభ ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గేలను కలిసి బీసీ 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని వివరించనున్నారు. ఈ నెల 24 సాయంత్రం ఇందిరా భవన్ లో 100 కాంగ్రెస్ ఎంపీలకు 42 శాతం బిసి రిజర్వేషన్ల అంశంపై సీఎం స్వయంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారన్నారు. ప్రధాని మోడి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించడం లేదని ఆపరేషన్ సింధూర్ పై సభలో ప్రధాని సమాధానం చెప్పాలని కాంగ్రెస్ సహా రాహుల్ గాంధీ ప్రయత్నం చేస్తే మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని, సభను వాయిదా వేయడంపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజల తరపున తాము రాజ్యాంగ బద్ధమైన డిమాండే చేస్తున్నామని, 140 కోట్ల ప్రజల గొంతును పార్లమెంట్ లో లేవనెత్తుతున్నామన్నారు ఎంపీ మల్లు రవి

# శరవేగంగా కొనసాగుతున్న ఉప్పల్ కురుమ సంఘం పనులు


## -పనులు పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్, జూలై 22 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని భారత్ నగర్ లో రూ.30 లక్షలతో చేపడుతున్న ఉప్పల్ కురుమ సంఘం రెండవ అంతస్తు భవన నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి,మంగళవారం పనులను ఉప్పల్ కురుమసంఘం నాయకుల తో కలిసి పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ, అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ, బట్కిరి దాను సాగర్ ,జనరల్ సెక్రెటరీ ఎర్ర శ్రీనివాస్ కురుమ, బండ సురేష్ కురుమ, కరికే మహేష్ కురుమ, బట్కిరి కుమార్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# ఫలహార బండ్ల ఊరేగింపులో పాల్గొన్న రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్, జూలై 22 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్‌లో ఆషాఢ మాస బోనాల సందర్భంగా నిర్వహించిన వివిధ ఫలహార బండ్ల ఊరేగింపుల కార్యక్రమాలలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డప్పుల వాయిద్యాలు, శివసత్తుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, పసిపిల్లల నుండి వృద్ధుల వరకు తీన్మార్ ఆటలతో డివిజన్ అంతా ఉత్సాహంగా మారింది. అమ్మవారి బోనాల తొట్టెల ఊరేగింపులు అంగరంగ ఎ ై బ ఁ వ ం గ ా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ''డివిజన్ లోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థించాను" అని తెలిపారు. నెహ్రూ నగర్ బద్ధి పోచమ్మ దేవాలయం, భవాని యూత్




అసోసియేషన్ %-% నెహ్రూ నగర్, గంగపుత్ర యూత్ అసోసియేషన్,రాజు యాదవ్ మహంకాళి అసోసియేషన్, రామంతపూర్ యాదవ సంఘం, ఓల్డ్ రామంతపూర్ మహంకాళి దేవాలయం,


రేణుక ఎల్లమ్మ యూత్ అసోసియేషన్ %-% కామాక్షిపురం, ఓల్డ్ రామంతపూర్ శ్రీ ఉరో పోచమ్మ, దేవాలయం యూత్ అసోసియేషన్

కార్పొరేటర్ తో పాటు డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్లమంగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో అంగరంగ వైభవంగా కొనసాగిన ఫలహారం బండి ఊరేగింపు

## ౧ ముఖ్య అతిథులుగా పాల్గొన్న సినీ దర్శకులు, నిర్మాత త్రినాథరావు నక్కిన, ఎమ్మెల్యే బి ఎల్ అర్, బేతి





**ఉప్పల్ జూలై 22 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ రాజు యాదవ్ యాదవ్ సంఘం, యాదయ్య హోటల్ బోటి చిన్న పలారం బండి ఊరేగింపు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ దర్శకులు, నిర్మాత త్రినాధరావు నక్కిన, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, సినీ రచయిత శ్రీనివాస్ రావు, జన్నంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్, కడతాల రాజేష్, సుధాకర్ రెడ్డి,దేవేంద్ర చౌదరి తదితరులు ఊరేగింపులో పాల్గొని ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా డప్పుల వాయిద్యాలు, శివసత్తుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, పసిపిల్లల నుండి వృద్ధుల వరకు తీన్మార్ ఆటలతో ఊరేగింపు ఉత్సాహంగా కొనసాగింది. పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొని ఊరేగింపును తిలకించి పునీతులయ్యారు. ఫలహారపు బండి ఊరేగింపులో భక్తులు ప్రజలు కని విని ఎరుగని రీతిలో పాల్గొని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, అన్ని పార్టీల నాయకులు, స్వచ్ఛంద సమస్యలను ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కార్యవర్గం నియామకం.





**కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్):** సెంట్రల్ జాయింట్ సెక్రటరీ మిస్టర్ అతుల్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణ బాధ్యతను నిర్వాహకులు ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు.

మహామన మదన్మోహన్ మాల్వి 1928లో భారత దేశంలోని పేద వెనుకబడిన పిల్లలకు స్కౌటింగ్ అర్హత కల్పించాలనే సంకల్పంతో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ప్రారంభించారు. అప్పట్లో అది ఒక సాధారణ సంఘంగా కొనసాగుతున్నా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ అధికారిక గుర్తింపు పొందిన సంఘంగా అభివృద్ధి చెందింది. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ సంస్థలు మిస్టర్ బద్రీనాథ్ రీజనల్ ఆర్గనైజింగ్ కమిషనర్ అనే కీలక పదవికి నియమితులయ్యారు. ఈ నియామకంతో ఆయనకు తూర్పు తీర రాష్ట్రాలైన తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో స్కౌటింగ్ కార్యకలాపాల సమన్వయ బాధ్యతలు అప్పగించబడ్డాయి. తన సుదీర్ఘ అనుభవం మరియు పరిపక్వతతో మిస్టర్ బద్రీనాథ్ స్కౌటింగ్ ఉద్యమానికి కొత్త ఊపును తీసుకు వస్తారని సంస్థ నమ్మకం వ్యక్తం చేసింది. ఈ ప్రాంతాలలో యువత సామాజిక సేవ కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొనేలా ఆయన ప్రణాళికలు రూపొందించనున్నారని తెలియజేశారు. ఆయన నాయకత్వంలో హిందుస్థాన్ స్కౌటింగ్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజంపై సానుకూల ప్రభావం చూపుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఁంఘం యొక్క పరిపాలన వ్యవహారాల్లో డాక్టర్ ప్రవీణ్ ను స్టేట్ చీఫ్ కమిషనర్ గా డాక్టర్ సురేష్ ను స్టేట్ సెక్రటరీగా అధికారికంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఇద్దరూ తమ అనుభవంతో సంస్థకు మరింత బలాన్ని చేకూర్చుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో కేంద్రస్థాయిని ప్రతినిధించే బాధ్యతలతో మిస్టర్ మహేందర్ నాయక్ ని నోడల్ అధికారిగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన తన గత అనుభవం సంకల్పం సమర్ధతను పరిగణలోకి తీసుకొని ఈ పదవికి ఎంపిక చేశారు. ముందున్న కార్యక్రమాల సమన్వయం, కేంద్ర మరియు ప్రాంతీయ విభాగాల మధ్య సమర్థవంతమైన సమాచార ప్రవాహం మరియు పర్యవేక్షణ బాధ్యతలు ఈ నూతన నియామకంతో మరింత బలపడనున్నాయి.

# నేర్ధం బాలకృష్ణ ఈశ్వర్ గౌడ్ ను ఆశీర్వదించిన మాజీ మంత్రి కేటీఆర్



**ఉప్పల్, జూలై 22 ( నమస్తే హైదరాబాద్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను మంగళవారం ఉదయం ఆయన నివాసంలో తెలంగాణ ఉద్యమకారుడు మాజీ రాష్ట్ర కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ తనయుడు నేర్ధం బాలకృష్ణ ఈశ్వర్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ బాలకృష్ణ ఈశ్వర్ గౌడ్ ను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. తన ఆశీస్సులతోపాటు ముక్కోటి దేవతల ఆశీస్సులతో ఇంతగానో ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# మాజీ మంత్రి హరీష్ రావు ను కలసిన పిట్టల నరేశ్ ముదిరాజ్



**ఉప్పల్, జూలై 22 ( నమస్తే హైదరాబాద్):** మాజీ మంత్రివర్యులు సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను మంగళవారం వారి నివాసం లో చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావు పిట్టల నరేష్ ను సత్కరించారు

# మంచినీటి నివావరణ కోసం ప్రత్యేక కృషి : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** కలుషిత మంచినీటి నివావరణ కోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ గోపినగర్ లోని స్థానిక వాసులు కలుషిత నీటి సమస్యపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరించారు. అనంతరం నెహ్రూనగర్, ప్రశాంతినగర్ కాలనీవాసులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. దీన్ని అదిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అనంతరం రోడ్డుకు అడ్డుగా ఉన్న విధ్యుత్ స్థంబాలను తొలగించమని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశించారు. రోడ్డు వెడల్పు కొరకు అడ్డుగా ఉన్న అరుగులను, ర్యాంపులను తొలగించాలని రోడ్డు వెడల్పు కొరకు స్థానికవాసులు సహకరించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిఈ నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, నర్సింహా రెడ్డి, ప్రభాకర్, మహేందర్ సింగ్, రేణు, దస్తగిరి, స్వామి, మహేష్, ప్రభాకర్, మల్లేష్, విజయ్, శ్రీశైలం, కుమార్, అశోక్, వంశీ, సాయి, చంటి మహిళలు స్వర్ణ, కాంత కుమారి, ప్రసన్న, పుష్ప, రాజమణి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూలై 22 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని తన కార్యాలయంలో కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.

చిల్కానగర్ డివిజన్లోని యాదగిరి రేషన్ షాప్ ఎదురుగా ఉన్న వీధిలో స్ట్రాం వాటర్ డ్రైన్స్ మరియు సిసి రోడ్ల కొరకు, సాయిరాం నగర్ కాలనీలో, శ్రీనగర్ కాలనీ మరియు ధర్మపురి కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీలో స్ట్రాం వాటర్ డ్రైన్ మరియు సిసి రోడ్ల కొరకు, బీరప్ప గడ్డ రామాలయం ఎదురుగా, బీరప్ప ఆలయం ఎదురుగా, బీరప్ప గడ్డ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు కొరకు మరియు పలు స్ట్రాం వాటర్ డ్రైన్ లకు మరియు సిసి రోడ్లకు వెంటనే నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. అదేవిధంగా ఇందిరానగర్, మల్లికార్జున నగర్ వైపు దారిలో ఉన్న ఇరిగేషన్ నాలాపై కల్వర్టుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సానుకూలంగా స్పందిస్తూ పైన వివరించిన అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఉప్పల్ భగాయత్‌కు మహార్ధశ..రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు

### ౧-పారిశుద్ధ్యం, ఫాగింగ్‌కు కోసం ప్రత్యేక చర్యలు
### ౧-పరమేశ్వర్‌రెడ్డి చొరవతో జడ్‌సీ వద్ద సమావేశం





**ఉప్పల్, జూలై 22 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ భగాయత్‌లోని హెచ్ఎండీఏ లే అవుట్‌లో సమస్యలు తీరనున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. ఇందుకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సమక్షంలో పరమేశ్వర్‌రెడ్డి, మందుముల రజితా రెడ్డి, ఉప్పల్ భగాయత్ రైతు సంఘం, ప్లాట్ల యజమానులతో సమావేశం జరిగింది. పరమేశ్వర్‌రెడ్డి లే అవుట్‌లో ఉన్న సమస్యలను ఇటీవలను జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే. ఇదే సమస్యలను సైతం ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి జడ్‌సీకి వివరించారు. జడ్‌సీ ప్రతి సమస్యపై సానుకూలంగా స్పందించారు. అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇందుకు రూ.30 కోట్ల నిధులను సైతం కేటాయించనున్నట్టుగా తెలిపారు.

లే అవుట్‌లో పారిశుద్ధ్య సమస్యకు సత్వర చర్యలను చేపట్టనున్నట్టుగా జడ్‌సీ తెలిపారు. దోమల సమస్య పరిష్కారానికి సైతం ప్రత్యేకంగా ఫాగింగ్ యంత్రాన్ని దీనికే కేటాయించనున్నట్టుగా చెప్పారు. వీధి దీపాలు, రోడ్లపై పడిన గుంతలను పూడ్చడం, డ్రైనేజీ, ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపడుతామన్నారు. ముఖ్యంగా లే అవుట్‌లోని ఖాళీ స్థలాల పరిరక్షణకు చుట్టూ గోడలను నిర్మించనున్నట్టుగా చెప్పారు. కార్యక్రమంలో ఎస్ ఈ అశోక్ రెడ్డి ,ఈఈ హరికృష్ణ ,డి.ఈ. వెనల్ గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్, రైతు సంఘం నాయకులు దుబ్బ నరసింహారెడ్డి ,మేకల హనుమంత్ రెడ్డి , గోనె అర్జున్ రెడ్డి , గోనె ప్రభాకర్ రెడ్డి ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి , సభ్యులు వక్కంటి శ్రీనివాస్ రావు , శివప్రసాద్ , చంద్రశేఖర్ రెడ్డి , బంగ్లా శ్రీనివాస్ రెడ్డి , సుభాన్ రెడ్డి , అంజి రెడ్డి , నరేంద్ర చౌదరి , వినోద్ పాల్గొన్నారు.

# అమ్మవారి తొట్టెల ఊరేగింపు, ఫలహార బండి ఊరేగింపులు పాల్గొన్న తవిడ బోయిన గిరిబాబు, నాయకులు





**ఉప్పల్, జూలై 22 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ మహంకాళి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా తొట్టెల ఊరేగింపు, ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొన్న రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడ బోయిన గిరిబాబు, పబ్బోజు బిక్షపతి చారి, ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ గోల్డ్ మెడలిస్ట్ ధీటి మనోజ్, గణేష్, రామంతపూర్ గంగపుత్ర బెస్త సేవా సంఘం అధ్యక్షులు వెంపటి సైదులు, బాకీ మల్లేష్, గంగపుత్ర యూత్ లీడర్ భాషా బోయిన శ్రీనివాస్, పబ్బు గణేష్, సత్య నగర్ కాలనీ డేనియల్, కృష్ణ, వీరేష్, బాలకృష్ణ, రామంతపూర్ గంగపుత్ర సంఘం సభ్యులు పెద్దపల్లి కిష్టయ్య, కాయ ఉపేందర్, రచ్చ రామస్వామి, కాపర్తి మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో వైభవంగా ఫలహారం బండి ఊరేగింపు..



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** ఆషాఢ బోనాల ఉత్సవాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మియాపూర్ లో ,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి ఎన్టీఆర్ నగర్ లో బోనాల ఉత్సవాలలో భాగంగా వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో,మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో బోనాల ఉత్సవాల్లో భాగంగా సహదేవ్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై పలహార బండి ని ప్రారంభించారు. ఫలహారం బండి ఊరేగింపు ముందు పోతురాజులు, వివిధ వేషధారణలు, కళాకారుల ప్రదర్శనలు,నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగని అన్నారు.అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్టిలో పేర్లు నమోదు చేసుకోవాలి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 22)** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఫార్మర్ రిజిస్టిలో రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఏఈవో శ్రీను అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఫణిగిరి రైతు వేదికలో ఫార్మర్ రిజిస్టి కార్యక్రమంలో భాగంగా రైతు కార్డు నమోదును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్టి ద్వారా రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాలను పొందే అవకాశం కలుగుతుందని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తయిన రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వబడుతుందని తెలిపారు. రైతుల ప్రయోజనాలు మరింత పెరిగి, పిఎం కిసాన్ పథకం కింద వచ్చే రూ. 6,000 సహాయం, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ యంత్రాలు, ఎరువులు, విత్తనాలు వంటి అనేక రాయితీలను పొందే అవకాశం కలుగుతుందన్నారు. అనంతరం వివ్యిధ గ్రామాలకు చెందిన రైతుల వివరాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 22)** మండల పర్యిధిలోని నాగారంబంగ్లా ఎక్స్‌రోడ్డు వద్ద నేడు లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సమాచార హక్కు వికాస సమితీ జిల్లా అధ్యక్షుడు గుంటకండ్ల ముకుందారెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయనతో పాటు సమాచార హక్కు వికాస సమితీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామార్శించిన మాజీ ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్



**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 22)** మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి మల్లేష్ తండ్రి మేడి నర్సయ్య, అలాగే గ్రామానికి చెందిన సిద్దం పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యం మతి చెందారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాధరి కిషోర్‌కుమార్ మంగళవారం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు గుండగాని అంబయ్య, యారాల రాంరెడ్డి, మాజీ ఎంపీపీ కూరం మణివెంకన్న, నాయకులు ఈదుల కిరణ్, ఈరేటి అంజయ్య, దోమల బాలమల్లు, కన్నెబోయిన మల్లేష్ చిప్పలపల్లి చిరంజీవి, బండగొర్ల యల్లయ్య, తీగుళ్ల యాదగిరి, కన్నెబోయిన మహేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటి కోసం ఎంతవరకైనా పోతాం తెలంగాణ వాటను కాపాడుకుంటాం



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** తెలంగాణ జలహక్కుల కోసం సాగుతున్న బనకచర్ల నీటి హక్కుల కోసం జంగ్ ఉద్యమంలో భాగంగా దేవరుప్పుల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బిఆర్‌ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించిన

ఈ సందర్భంగా విద్యార్థులకు బనకచర్ల నీటి వివాదం, ఆంధ్రప్రదేశ్ ఒప్పందాల ఉల్లంఘన, గోదావరిలో తెలంగాణ హక్కుపై సాగుతున్న అన్యాయం గురించి వివరించారు. బనకచర్ల ద్రోహాన్ని బద్దలుకొదాం తెలంగాణ వాటాను కాపాడుకుందాం అనే నినాదాలు విద్యార్థుల్లో ఉత్సాహం నింపాయి.

కార్యక్రమంలో బిఆర్‌ఎస్వి రాష్ట్ర కార్యదర్శి రాజేష్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పోశాల పవన్ గౌడ్ దేవరుప్పుల మండల బిఆర్‌ఎస్వి అధ్యక్షులు పందేనబోయిన మధు ముదిరాజు.నవీన్ నాయక్. గుండే రమేష్.మహేందర్ నాయక్, శ్రవణ్ ముదిరాజ్,ఆంజనేయులు నాయక్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

జై తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందీ.

# అభివృద్ధి కోసం పైసా ఇవ్వకుండా వేలకోట్ల రూపాయల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుంటుంది

## కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్):** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూముల వేలంపై కె.పి.హెచ్. బి కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతీసారి కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని స్థలాలకు వేలం పాట నిర్వహిస్తూ భూములను అమ్ముకుంటున్నదని ఎద్దేవా చేశారు. 1400 ఎకరాలలో ఏర్పాటైన కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు స్థలంలో 10 శాతం భూమిని ప్రజల వినియోగార్థం కేటాయించటం జరిగిందని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అటువంటి భూములను సైతం వేలం వేస్తున్నదని, మాస్టర్ ప్లాన్ లో 100 ఫీట్లు రోడ్డు ఉండగా, హౌసింగ్ బోర్డు అధికారులు మాత్రం తమ ప్లాన్ లో 40 ఫీట్లు రోడ్డు చూపిస్తూ మిగిలిన స్థలాన్ని వేలం వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన భూములను వేలం వేసిందని, కానీ ఈ 18 నెలల్లో కూకట్‌పల్లి నియోజకవర్గానికి 18 పైసలు కూడా ఇవ్వలేదని అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో హౌసింగ్ బోర్డు స్థలాలను వేలం వేయటం కాకుండా వాటిని పరిరక్షించి వాటిలో పార్కులు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఉపయోగ పడేలా చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజులలో సుమారు 5 వేల కోట్ల రూపాయల విలువైన హౌసింగ్ బోర్డు భూములను వేలం వేయనున్నదని, ఆ ప్రతిపాదనను వెనక్కి తీసుకొని ఆ భూములను ప్రజల అవసరం కోసం వినియోగిలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. అంతకు ముందు హౌసింగ్ బోర్డులోని విఘ్నేశ్వర ఆలయంకు ఆనుకుని పక్కనే వున్న హౌసింగ్ బోర్డు స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు, సతీష్ అరోరా, కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# వాన కొండయ్య గుట్టకు బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే కోటి రూపాయల నిధులు మంజూరు

## ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కోటి రూపాయలు తెచ్చామనడం విడ్డూరం





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ):** దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్,జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వాన కొండయ్య గుట్ట బిఆర్‌ఎస్ ప్రభుత్వం లోనే కోటి రూపాయలు నిధులు మంజూరైనాయని ఎలక్షన్ ముందు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 100 కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చారని తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వాన కొండయ్య గుట్టకు కోటి రూపాయలు నిధులు తెచ్చామంటూ చెప్పడం మంచి పద్ధతి కాదని గుర్తుంచుకోవాలని సూచించారు. కోటి రూపాయలతో గుడి గోపురం కడతారా సీసీ రోడ్లు వేస్తారా కాంగ్రెస్ పార్టీకి క్లారిటీ ఉండాలని అన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హయంలో క్వారీ పనులను ఆపినందుకు బిఆర్‌ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ హయంలో అక్రమ కేసులు పెట్టి నోటీసులు పంపించారు. గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయంలో చిన్నమదూరు నుండి గంగాపురం వరకు ఐదు కోట్లతో బీటీ రోడ్లు మంజూరు అయినవి ఆ నిధులు ఏమాయని కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో, బిఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, తాటిపల్లి మహేష్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, జోగు సోమ నరసయ్య, తీగల సత్తయ్య, మాజీ సర్పంచ్ రాజన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు లోడాంగి వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి హనుమంతు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచర్ల బాబు,మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్, వంగ అర్జున్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, తోటకూరి కిష్టయ్య, కారు పోతుల బిక్షపతి, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు





**నాగారం, నమస్తే హైదరాబాద్: (జులై 22)** ప్రజా పాలనలో భాగంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా 1.14 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఫణిగిరి గ్రామంలో 70 లక్షల రూపాయలతో వేసిన సిసి రోడ్లను ప్రారంభించారు. పసునూరు గ్రామంలో 20 లక్షలతో మంజూరైన గ్రామపంచాయతీ భవనానికి, నాగారం గ్రామమంలో 12 లక్షలతో అంగన్వాడీ భవనానికి, మాచిరెడ్డిపల్లి గ్రామమంలో 12 లక్షల రూపాయలతో మంజూరైన అంగన్వాడీ కేంద్రం భవనాలకు శంకుస్థాపన చేశారు.పసునూరు గ్రామంలోమల్లేపాక శ్రీను కుమార్తె మల్లెపాక శ్రీజ ఉన్నత చదువుల కోసం 25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా రెండు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా రైతులు, ప్రజల యొక్క ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ రైతు భరోసా తొమ్మిది వేల కోట్లతో పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేసిందని,ఇందిరమ్మ ఇండ్లు, రెండు వందల యూనిట్ల ఉచిత కరెంటు, సన్నబియ్యం పంపిణీ, రేషన్ కార్డులను పంపిణీ చేస్తూ రైతులకు పేదలకు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని అన్నారు. 52 వేల మెజార్టీతో తుంగతుర్తి ప్రజలు నన్ను గెలిపించారని అదే విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజ్ చామంతి నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య,పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ మాజీ జడ్ పి టి సి కడియం పరమేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు షేక్ వలి, సుంకరి జనార్ధన్ యల్మకంటి సోమయ్య మాజీ పిఎసిఎస్ చైర్మన్ గుంటకండ్ల అశోక్ రెడ్డి, బొజ్జ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి కన్నెబోయిన వెంకటబిక్షం నాతి వీరమల్లు కృష్ణమూర్తి కమటం శ్రీను, పసునూరు, మాజీ ఎంపిటిసీ మంజుల,పసునూరు అజాద్ యూత్ క్లబ్ సభ్యులు ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి మంగదుడ్ల దశరథ చిత్తలూరి వెంకటయ్య, వడ్డె యాదగిరి,నాతి వెంకన్న పాల్వాయి పరుశురాములు గద్దల సైదులు, కొలిపాక సాయికుమార్, పొదిల నరేష్, తహసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో కే మారయ్య డి ఈ బాబురావు, ఏయి.మహేష్ పంచాయతీ కార్యదర్శులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షాకింగ్.. ఒక చిన్న కూరగాయల వ్యాపారికి రూ.29 లక్షల జీఎస్టీ నోటీసు.. కారణం తెలుసా?

ఒక చిన్న కూరగాయల విక్రేతకు రూ.29 లక్షల %+ూ% నోటీసు వచ్చింది. దీనిని చూసిన సదరు కూరగాయల వ్యాపారి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. నోటీసు చూసిన తర్వాత, విక్రేత ఆ మొత్తాన్ని ఎలా చెల్లించాలో అర్థం చేసుకోలేకపోతున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలోని హావేరిలో జరిగింది.కూరగాయల వ్యాపారి శంకరగౌడ గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్స్ సమీపంలో ఒక చిన్న కూరగాయల దుకాణం నడుపుతున్నాడు. అతని కస్టమర్లలో ఎక్కువ మంది యూపీఐ లేదా ఇతర డిజిటల్ వాలెట్ల ద్వారా అతనికి డబ్బు చెల్లించడం ద్వారా అతని నుండి కూరగాయలు కొంటారు.

# ఎరువుల దుకాణాలపై ఆకస్మికా తనిఖీలు

## ఎరువులను ఎక్కువ ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )**దేవరుప్పుల మండలంలో కడవెండి సింగరాజుపల్లి దేవరుప్పుల లోని ఎరువుల దుకాణాలపై ఆకస్మాక తనిఖీలు చేసిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, ఈ సందర్భంగా ఎరువుల దుకాణాల డీలర్స్ కి సూచనలు తెలిపారు, ఎరువులను ఎక్కువ ధరలకు విక్రయించరాదు. ఒకవేళ ఏడీలర్ అయినా అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, అలాగే యూరియాకి లింకులు పెట్టి ఇవ్వకూడదు ఎరువుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది పెట్టకూడదని అన్నారు. అన్ని రకాల ఎరువులు అందుబాటులో రైతులకు కావలసినంత ఇవ్వాలని అన్నారు. దేవరుప్పుల లో వ్యవసాయ శాఖ తరపున మహోత్సవం కార్యక్రమం ప్రారంభించారు, 3.1/1/2025 లోపం పట్టా పాసు బుక్ వచ్చిన ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్టర్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు తెలియజేశారు, వారితో పాటు మండల ఏవో దివ్య, సాగర్, పాల్గొన్నారు.

# టీయుడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

–వీపనగండ్ల మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముంత కృష్ణయ్య యాదవ్

**నమస్తే హైదరాబాద్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం రోజు జరిగే టీయుడబ్ల్యూజే (ఐజేయు) తృతీయ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని వీపనగండ్ల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముంత కృష్ణయ్య యాదవ్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న టీయుడబ్ల్యూజే యూనియన్ పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రతి సమస్యలపై గళమెత్తి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి జర్నలిస్టులకు కావలసిన విద్య, వైద్యం, అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలపై మొదటి నుంచి కొట్లాడి ఇప్పించిన ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే అని చెప్పారు. వనపర్తి మండలం చిట్యాల వద్ద దేశినేని పంక్షన్? హాల్లో 23న బుధవారం జరగనున్న తృతీయ జిల్లా సభలకు ముఖ్య అతిథులుగా మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్, ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్నారాయణ, రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి వస్తున్నారని, టీయూడబ్ల్యూజే




ఐజేయూ సభ్యత్వం కలిగిన ప్రతి ఒక్కరు మహాసభలకు హాజరైవిజయవంతం చేయాలని కోరారు.

# కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ కందుకూరి బిక్షపతి కనుమూత



**నమస్తే హైదరాబాద్ :** కాట్రపల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కందుకూరి బిక్షపతి మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే లేడీ సింగం మన ప్రియతమ నాయకురాలు యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి బిల్లా సుదీర్ రెడ్డి కాట్రపల్లి ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్ ఉల్లెంగల నరసయ్య యుల్లెంగల యాదగిరి మచ్చర్ల ప్రభాకర్ , యూత్ నాయకులు ప్రవీణ్ పెల్లి మహేందర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు, కాట్రపల్లి గ్రామ పార్టీ నాయకులు చిట్యాల వెంకన్న జైపాల్ రెడ్డి గ్రామ సీనియర్ నాయకులు మరియు వివిధ గ్రామాల నాయకులు అందరూ కలిసి మండల అధ్యక్షులు ఈదులకంటీ రవీందర్ రెడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేశారు అనంతరం ఆయన పార్టీకి చేసిన సేవలు మర్చిపోలేనిది ఇది చాలా బాధాకరమైన విషయం

కందుకూరి బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది

# తలుపుల ఎగువపేటలో ఘనంగా వాన పీరు ఉరేగింపు

**నమస్తే హైదరాబాద్ :** శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలం ఎగువపేట గ్రామంలో పరంపరల పూజా సంప్రదాయాలను చాటుతూ వాన పీరు ఉరేగింపును స్థానికులు ఘనంగా నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు, వివిధ కులాల నాయకులు ఎంతో ఉత్సాహంగా, భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.కుల మత భేదాలు లేకుండా, ఐక్యత సందేశాన్ని వినిపిస్తూ, గ్రామ యువత సమిష్టిగా ముందుండి ఈ ఉరేగింపులో చురుకుగా పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి, పరస్పర సౌభ్రాత్రానికి నాంది పలికేలా ఈ ఉత్సవం కొనసాగిందిఉరేగింపు ఊరంతటా విస్తరించి చివరికి గ్రామ బస్టాండ్ వద్దకు చేరుకుంది. అక్కడ పెద్దలు, యువత కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, వానల కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇది కేవలం ఒక సంప్రదాయం కాదు, మన ఐక్యత, మన విలువల ప్రతిబింబం. మానవత్వం ముద్రితమైన ఈ ఉత్సవాలు యువతకు మార్గదర్శిగా నిలవాలి" అని పేర్కొన్నారు.



# నాగారం -అర్వపల్లి గ్రామాల మీదుగా వెళ్లే పెద్ద కాలువను శుభ్రం చేయించిన ఎమ్మెల్యే నాగరాజు



**నమస్తే హైదరాబాద్ :** హసన్పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామ పెద్ద చెరువు నుంచి అర్వపల్లి వరకు వెళ్లే పెద్ద కాలువ గుర్రపుడెక్క చెట్లు చెదారంతో నీళ్లు సరిగా అందడం లేదని స్థానిక నాయకులు రైతులు నిన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు దృష్టికి రావడంతో వారు వెంటనే స్పందించి సంబందిత అధికారులతో మాట్లాడి నేడు జేసీబీ సహాయంతో గుర్రపుడెక్క, చెట్లు చెదారం శుభ్రం చేయించారు... తక్షణమే స్పందించి జెసిబి సహాయంతో శుభ్రం చేయించిన ఎమ్మెల్యే నాగరాజుకు అధికారులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన నాగారం, అర్వపల్లి గ్రామాల నాయకులు రైతులు..

# క్రీడా దుస్తులను సద్వినియోగం చేసుకోవాలి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 22)** విద్యార్థులు దాతలు అందించిన క్రీడా దుస్తులను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్, నాగారం సర్కిల్ సీఐ డి.నాగేశ్వర్‌రావులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వర్ధమానుకోట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గ్రామానికి చెందిన యారాల రాంరెడ్డి, సైరెడ్డి వెంకట్‌రెడ్డి, ఈదుల యాదగిరి, ఈదుల మురళీల ఆర్థిక సహకారంతో 90 మంది విద్యార్థులకు రూ.30 వేలు విలువ గల స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమన్నారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు స్పోర్ట్స్ డ్రెస్సులు బహకరించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు సేవా దక్పదాన్ని కలిగి ఉండాలన్నారు. అనంతరం దాతలను అధికారులు, ఉపాధ్యాయ బందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.డీ బురహనోద్దీన్, ఎస్ఐ ఎం ఐలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ నియోజకవర్గ మాజీ mla డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారి జన్మదిన వేడుకలు



జుజ్జూరు గ్రామంలో గాంధీ బొమ్మ సెంటర్ నందు ఘనం గా చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి గ్రామం లోని సీనియర్ నాయకులు మరియు %ఎంతీ జూఖతీఱ% నాయకులు మరియు వార్డు సభ్యులు మరియు యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సామాజిక ఉద్యమాలకు ఆధ్యుడు దాశరథి



**నమస్తే హైదరాబాద్** తన రచనల ద్వారా సామాజిక ఉద్యమాలకు ఆధ్యుడుగా ఉన్న కవి, రచయిత దాశరథి అని ప్రజా కవి, పిడిఎఫ్ కన్వీనర్ దర్శి శేషారావు అన్నారు. మంగళవారం పెదకూరపాడు లోని కచేరి సెంటర్లో దాశరథి జయంతి వేడుకలు పెదకూరపాడు అభివృద్ధి వేదిక (పిడిఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మాజీ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాల్రావు మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం తన రచనల ద్వారా ప్రజలను చైతన్య పరిచారన్నారు. రిటైర్డ్ హెడ్ మాస్టర్ వీరయ్య, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిజాం పాలకుల చేతిలో స్వేచ్ఛ, స్వాతంత్రాలు కోల్పోయిన ప్రజలకు తన రచనల ద్వారా సమాజాన్ని జాగృతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం మస్తాన్రావు, కే అప్పారావు, పి శీను, షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు.

# నరకానికి మార్గం అత్తులూరు రామాపురం రోడ్డు



**నమస్తే హైదరాబాద్** :పెదకూరపాడు అమరావతి మండలాల పరిధిలో గల రామాపురం అత్తులూరు రోడ్డు ప్రయాణికులకు, రైతులకు ,రైతు కూలీలకు, వాహనదారులకు, ఇబ్బంది కరంగా నరకయాతనగా మారింది వర్షం పడితే ఈ రహదారిలో వెళ్లాలంటే ప్రాణాలు అరచేతులు పెట్టుకుని వెళ్లాల్సిందే, అదేవిధంగా పెదకూరపాడు బుచ్చిపాలెం రోడ్డు పూర్తిగా కుంగిపోయి ఇబ్బందులు ప్రయాణులకు కలిగిస్తుంది ఈ మార్గంలో ఇసుక ట్రాక్టర్లు ఎక్కువగా తిరగుటం వల్ల రోడ్డు పూర్తిగా కుంగిపోయింది సంబంధిత అధికారులు స్పందించి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి చర్యల చేపట్టవలసిందిగా ఆయా గ్రామాల ప్రజలు మంగళవారం కోరారు

# చల్లా నీ అబద్ధాలు చెల్లవు..!

- ప్రజాతీర్పును అవమానిస్తే రాజకీయ సమాధి తప్పదు
- హామీల అమలు ప్రజాక్షేత్రంలోకి వస్తే కనిపిస్తది
- గ్రామాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చూడండి
- పదేళ్ల పాలనలో రేషన్ కార్డు ఇవ్వలేని వ్యక్తులు ప్రజా ప్రభుత్వం గురించి మాట్లాడడం హాస్యాస్పదం
- పాలనంతా మట్టి మాఫియా , కాంట్రాక్టులు తప్ప ప్రజలు ఏనాడైనా పట్టించుకున్నారా..?
- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండాకు, నాయకులకు అవమానం తప్పదు
- మొరం దందా గురించి మాజీ ఎమ్మెల్యే చల్లా మాట్లాడడం విడ్డూరం
- ప్రజల ఇళ్ల నిర్మాణాలకు మట్టి తరలింపుపై కూడా చల్లా వ్యాఖ్యలు చేయడం ఆయన సిగ్గు చేటు
- కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సేవ దాల్, రాష్ట్ర నాయకులు గోదాసి చిన్న

పరకాల : అభివృద్ధి చేస్తారని నమ్మి రెండు సార్లు అధికారం కట్టబెట్టిన సమయంలో మట్టిదందా పేర చేరువులను మాయం చేసి ప్రజలను పక్కన బెట్టి కాంట్రాక్టులకే ప్రాధాన్యతనిచ్చిన వ్యక్తి నేడు అధికారం కోల్పోయాక ప్రజలపై లేని ప్రేమను ఒలకబోయడం చేసి నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సేవ దాల్ ... రాష్ట్ర నాయకులు, మరియు పరకాల నియోజకవర్గ నాయకులు గోదాసి చిన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రజాప్రభుత్వంపై పరకాల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన ఓ ప్రకటనపై ఆయన స్పందించారు.

ఈ సంధర్భంగా గోదాసి చిన్న మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో నిత్యం మట్టి మాఫియానే ప్రధాన ఎజెండాగా వందల కోట్ల రూపాయలు మాఫియా చేసిన వ్యక్తి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై సత్యదూరమైన వ్యాఖ్యలు చేసి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. గత పదేళ్లలో ఏ నాడు ఓ పేద కుటుంబానికి ఓ ఇళ్లు కట్టించలేని మాజీ ఎమ్మెల్యే చల్లా ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో పండగ వాతావరణంలో ఇళ్ల నిర్మాణాలు జరుగుతుండడంతో చూసి ఓర్వలేకపోతున్నారని చిన్నా మండిపడ్డారు.


పేద ప్రజలు ఇళ్లు కట్టుకునే క్రమంలో ఇంటి అవసరాలకు మట్టిని తరలించుకుంటున్నా దానిపై పనికిరాని వ్యాఖ్యలు చేయడం ఆయనకు సామాన్యుల పట్ల ఉన్న చిన్న చూపుకు నిదర్శనమని చిన్నా అన్నారు.అధికారంలో ఉండగా నిత్యం మట్టి దందానే ప్రధాన ఎజెండా పదేళ్ల పానలో వందల కోట్ల రూపాయలు దండుకోవడానికి పదుల సంఖ్యలో చేరువులను, వందల ఎకరాల అసైన్డ్ , ప్రభుత్వ భూములను చెరబట్టిన చల్లా దర్మారెడ్డి సామాన్యుల ఇంటి నిర్మాణాలకు నాలుగు ట్రాక్టర్ల మట్టిని తరలించడాన్ని మాఫియాగా మాట్లాడితే ఆయన హయాంలో జరిగిన మట్టి మాఫియాను ఏమనాలో ఆయనే ప్రజలకు బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టులే ప్రధాన లక్ష్యంగా సాగిన చల్లా పాలనలో ప్రజలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదనే విషయం నియోజకవర్గంలో ఏ గ్రామానికి ఏ విధికి వెళ్లిన ఏ గడప తట్టిన ప్రజలు చెబుతారని దుయ్యబట్టారు.

చల్లా దర్మారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవాడికైనా ఒక్క రేషన్ కార్డు ఇప్పించలేని వ్యక్తులు నేడు ప్రజా ప్రభుత్వం వచ్చిన సామాన్యుల సంక్షేమమే మొదటి ప్రాధాన్యతగా భావించి



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు పంపిణి చేయడాన్ని పార్టీలకతీరంగా ప్రజల నాయకుడిగా అభింనదించాల్సింది పోయి హామీలు నేరవేర్చలేదని ప్రకటనలు చేయడం వారి రాజకీయ నీతికి నిదర్శనమని చిన్నా అన్నారు. చల్లా దర్మారెడ్డికి నిజంగా హామీల అమలును నాలుగు గోడల మధ్య ఉండి చూడకుండా గ్రామాల్లో పర్యటించి వాస్తవాలను గ్రామాల్లో ప్రజలనే అడిగి తెలుసుకుని అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనదక్షతను గురించి ప్రకటన చేయాలని గోదాసి చిన్నా డిమాండ్ చేశారు. కేవలం పత్రిక ప్రకటనల కోరకు అసత్యాలనే ప్రచారం చేయాలని చూస్తే మీ ప్రకటనలు అధికారం కల్పోయాక ఇంతకాలం మౌనంగా ఉండి ఇప్పుడు చేస్తున్న స్థానిక ఎన్నికల స్వార్థాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తప్పక బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో రాజకీయ సమాధి కట్టి రాష్ట్రంలో గులాబీ చీడను సమూలంగా నివారించడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగానే ఉన్నారని గోదాసి చిన్నా హెచ్చరించారు.

# జనసేనలోకి చేరిన దాకరం ప్రముఖులు





**నమస్తే హైదరాబాద్ :** జనసేనలోకి చేరిన దాకరం ప్రముఖులు జెనసేన పార్టీ ముదినేపల్లి మండలాధ్యక్షుడు వీరంకి వెంకటేశ్వరరావు సమక్షములో దాకరం గ్రామం నుండి గ్రామా ప్రముఖులు వేములపల్లి రాజేష్ , దాకరం పంచాయతి 6వ వార్డ్ మెంబర్ నగదాసి విజయకుమార్, జనసేన పార్టీ లోజేరారు వారితో వీరంకి వెంకటేశ్వరరావు పార్టీ సిద్ధాంతాలని,అనుసరించి ప్రజాస్వామ్యబద్దముగా ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు వచ్చిన వారికి జెనసేన పార్టీలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం వేములపల్లి రాజేష్,నగదాసి విజయ్ కుమార్ మండలంలో జెనసేన పార్టీ సిద్దాంతంతో ,క్రమశిక్షణతో బలోపేతం చేస్తామన్నారు

## అచ్చంపేట గా తాసిల్దార్ శ్రీనివాసరావు




**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ అచ్చంపేట మండల తహసీల్దార్ గా కుంభ శ్రీనివాసరావు మంగళవారం విధులు చేపట్టారు ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ సునీత మరియు వీఆర్వోలు వీఆర్ఏలు ఇతరత్రా ఆఫీస్ సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

# లోతట్టు బ్రిడ్జిలను పరిశీలించిన ఎమ్మార్వో ధనలక్ష్మి :





**నమస్తే హైదరాబాద్ :** గత రెండు రోజులుగా పెదకూరపాడు మండలంలో కురుస్తున్న వర్షాలకు పొంగి పొర్లుచున్న లోతట్టు ప్రాంత బ్రిడ్జిలను మంగళవారం పరిశీలించారు పెదకూరపాడు మండల తాసిల్దార్ ధనలక్ష్మి ఎలాంటి ప్రమాదాలు లేకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఎంఆర్ఓ తెలిపారు మండలంలోని తాళ్లూరు బలుసుపాడు కంభంపాడు లోతట్టు ప్రాంతంలో ఉన్న బ్రిడ్జిలను ఆమె పరిశీలించారు ఆమె వెంట సిబ్బంది వీఆర్వోలు సిలువకుమార్, జాన్ సైదా, తదితరులు ఉన్నారు

# పాప గుండె ఆపరేషన్ కొరకు 15 వేలు ఆర్థిక సహాయం

## కోలా రాధాకృష్ణ, చైతన్య గ్రామ ప్రజల ప్రోత్సాహం మరో లేనిది





**నమస్తే హైదరాబాద్ :** ప్రకాశం జిల్లా వాస్తవ్యులు కొత్తపట్నం నివాసి నిరుపేద కుటుంబంకి చెందిన అవనిగడ్డ రామకృష్ణ , రూతు కుమారి దంపతుల కుమార్తె అవనిగడ్డ శిరీష పాప వయసు 7 సంవత్సరములు. ప్రస్తుతం 3 వ తరగతి చదువుతున్నది .పుట్టుకతోనే గుండెకు రంధ్రము ఉన్నది గుండె ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పినారు .ఆపరేషన్ కొరకు పాపని విజయవాడలోని ఆంధ్ర హాస్పిటల్ నందు అడ్మిట్ చేయడం జరిగినది ఈ విషయం తెలుసుకున్న కోలా రాధాకృష్ణ పాప యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని కరేడు చైతన్య నగర్ గ్రామ యువకులు మరియు పెద్దల ప్రోత్సాహంతో పాప ఆపరేషన్ కొరకు తమ గ్రామం వంతు సహాయంగా 15 వేల రూ॥లు ఆర్థిక సహాయం చేయడం జరిగినది . ఈ మొత్తాన్ని కరేడు చైతన్య నగర్ గ్రామ యువకులు దైవముగా భావించే రామాయపట్నం వాస్తవ్యులు అవనిగడ్డ నాగయ్య చైతన్య నగర్ గ్రామం తరపున ఆంధ్ర హాస్పిటల్ కి వెళ్లి పాప తండ్రికి 15వేల రూ॥లు అందించడం జరిగినది ఆ పాప త్వరగా కోలుకోవాలని చైతన్య నగర్ గ్రామ ప్రజలు ఆ భగవంతుని ప్రార్థించడం జరిగినది.

# విద్యార్థులకే నేరుగా కాస్మొటిక్ చార్జీలు

నార్కట్‌పల్లి, జూలై 22 ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు అందించే కాస్మోటిక్ చార్జీలు ఇకపై నేరుగా వారికే అందనున్నాయి. హాస్టల్ వి ద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు చెల్లించేందుకు ఇప్పటి వరకు అమలులో ఉన్న విధానంలో సాంఘిక సం క్షేమశాఖ ఉన్నతాధికారులు మార్పులు ప్రవేశపెట్టా రు. కాస్మోటిక్ చార్జీలను నేరుగా విద్యార్థుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలలోనే వేయాలని నిర్ణయించారు. దీం తో జిల్లాలోని హాస్టల్ విద్యార్థులందరూ బ్యాంకుల్లో ఖాతాలను తెరిచే పనిలో ఉన్నారు. విద్యార్థులకు అందజేసే కాస్మోటిక్ చార్జీల చెల్లింపులో గతంలో కొంత దుర్వినియోగమైందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ సరికొత్త విధానాన్ని తీసుకువస్తున్నారు. గతంలో హాస్టల్ వార్డెనల ద్వారా హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు ప్రభుత్వం ప్రతీ నె లా కాస్మోటిక్ చార్జీలు చెల్లిస్తుంది. తరగతులను బట్టి ఈ చార్జీలు ఉన్నాయి. వీటితో సబ్బులు, కొబ్బరినూనె, పెన్నులు తదితర వస్తువులను విద్యార్థులు కొనుగోలు చేసేవారు. గత విద్యా సంవత్సరం వరకై తే బాలికలకు 3వ తరగతి నుంచి 7వ తరగతి వర కు ఒక్కో విద్యార్థికి రూ.55లు ఆపైన 10వ తరగతి వరకు రూ.75ల చొప్పున కాస్మోటిక్ చార్జీలు చెల్లించేది. అదేవిధంగా బాలురకైతే 3వ తరగతి నుండి 10 తరగతి వరకు క్షవరం చార్జీలు కలుపుకొని ఒక్కొక్కరికి రూ.62లు కాస్మోటిక్ చార్జీలు చెల్లించేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాలికలకు 3 నుంచి 7 తరగతుల వారికి రూ.175, 8వ నుంచి 10వ తరగతి వరకు రూ.275లు పెంచింది. అదేవిధంగా బాలురకైతే 3 నుంచి 7వ తరగతి వరకు రూ.150, 8వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.200లు పెంచింది. అయితే ఈ డబ్బులను హాస్టల్ ఖాతాలో ప్రభుత్వం జమచేయగా వార్డెన్లు డ్రా చేసి విద్యార్థులకు అందజేసేవారు.

# సినిమా



## ఇబ్బందుల్లో ఉన్నా.. బాగా కుంగిపోయా'.

ప్రస్తుతం జబర్దస్త్, శ్రీదేవీ డ్రామా కంపెనీతో పాటు పలు టీవీషోలతో బిజి బిజీగా ఉంటోంది యాంకర్ రష్మీ. సినిమాల్లోనూ మెరుస్తోంది. ఇక సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను అందులో షేర్ చేసుకుంటుంది. అలాగే తన గ్లామరస్ ఫొటోలు, వీడియోలను ఫాలోవర్లతో పంచుకుంటుంది. అయితే ఉన్నట్లుండి రష్మి ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. దీనిని చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఆమెకు ఏమైందంటూ? నెట్టింట ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. 'ప్రస్తుతం నేను వ్యక్తిగతంగానూ, వృత్తిపరంగానూ కాస్త ఇబ్బందులో ఉన్నాను. అలాగే సోషల్ మీడియాలో చెప్పే అడ్డమైన నీతులు వినే ఓపిక, తీరిక నాకు లేదు. అందుకే నెల రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. నేను మళ్లీ బలంగా, ధైర్యంగా తిరిగొస్తానని హామీ ఇస్తున్నాను. నేను ఇంకా చాలా నిరూపించుకోవాల్సి ఉంది. నా శక్తిని నేను పునరుద్ధరించుకోవాల్సిన అవసరముంది. దానికి మీ డిజిటల్ ఎంకరేజ్ మెంట్ అవసరం లేదు. నాకున్న కాన్ఫిడెన్స్ తో దాన్ని సాధించుకోలగను' నా దృఢమైన ఆత్మవిశ్వాసాన్ని నేనెప్పుడు కోల్పోలేదు. అదెప్పుడూ నా దగ్గరే ఉంటుంది. అయితే ఎక్కడో ఓ చోట నేను బాగా కుంగిపోతున్నాను. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం కనుక్కోవాల్సిన సమయం ఆసన్నమైంది. సోషల్ మీడియాలో నేను యాక్టివ్‌గా లేకపోయినా మీ ప్రోత్సాహం, ప్రేమ, సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాను' అని రష్మి రాసుకొచ్చింది.





## ఈ ఒక్క ఆకు సర్వరోగ నివారిణి.. దీని రసం కొంచెం తాగితే డయాబెటిస్ సహా రోగాలన్నీ పరార్..

బొప్పాయి పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్న విషయం అందరికీ తెలుసు.. కానీ బొప్పాయి ఆకులు కూడా అంతే మేలు చేస్తాయని మీకు తెలుసా?.. అవును.. ఆయుర్వేదంలో ఈ ఆకులను సంజీవనిలా పేర్కొంటారు. బొప్పాయి ఆకుల్లో పోషకాలతోపాటు.. ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. బొప్పాయి ఆకుల రసం తాగడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని.. ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి ఆకుల రసంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అంతేకాకుండా వీటిలో ఉండే ఎంజైమ్‌లు, యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడతాయి.. అంతేకాకుండా.. వారానికి మూడు సార్లు బొప్పాయి ఆకుల రసం తీసుకుంటే.. పలు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంటున్నారు ఆరోగ్య నిపుణులు.. బొప్పాయి ఆకుల రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి..

బొప్పాయి ఆకుల రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

డెంగ్యూ జ్వరానికి చికిత్స చేయడంలో బొప్పాయి ఆకుల రసం.. చాలా ప్రభావవంతంగా పరిగణిస్తారు. డెంగ్యూ వచ్చినప్పుడు, శరీరంలో ప్లేట్‌లెట్ల సంఖ్య వేగంగా తగ్గడం ప్రారంభమవుతుంది. బొప్పాయి ఆకులలో ఉండే పపైన్, కైమోపాపైన్ వంటి ఎంజైమ్‌లు ప్లేట్‌లెట్లను పెంచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఈ రసం శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.. ఇది కోలుకోవడాన్ని వేగవంతం చేస్తుంది.

బొప్పాయి ఆకుల రసం జీర్ణవ్యవస్థకు చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఇది గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి కడుపు సమస్యలను తొలగిస్తుంది. ఈ రసం పేగులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది.. ఇంకా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

బొప్పాయి ఆకులలో విటమిన్ సి, విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఈ మూలకాలన్నీ శరీర వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడతాయి. ఈ రసం క్రమం తప్పకుండా తాగడం వల్ల జలుబు, ఇతర ఇన్ఫెక్షన్లు నివారింపబడతాయి.

బొప్పాయి ఆకుల రసం మధుమేహ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే పదార్థాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి.. ఇది మధుమేహాన్ని నిర్వహించడం సులభం చేస్తుంది.

బొప్పాయి ఆకుల రసం చర్మానికి చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి.. ముడతలు, మొటిమలు, మచ్చలను తగ్గిస్తాయి. ఈ రసం చర్మాన్ని మెరుగుపరచడంలో, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

బొప్పాయి ఆకుల రసం కాలేయానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది. సిర్రోసిస్, కామెర్లు వంటి కాలేయ సంబంధిత వ్యాధులను నివారిస్తుంది. అదనంగా, ఈ రసం కాలేయం సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది.


బొప్పాయి ఆకులలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్ నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఈ రసం శరీరంలోని విషాన్ని తగ్గించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది క్యాన్సర్‌కు నివారణ కానప్పటికీ, నివారణగా ఇది ప్రభావవంతంగా ఉంటుంది.

బొప్పాయి ఆకుల రసం జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనిలోని పోషకాలు జుట్టును బలోపేతం చేస్తాయి. ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. బొప్పాయి ఆకుల రసం తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో.. చుండ్రును తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

బొప్పాయి ఆకుల రసం ఇలా తయారు చేసుకోండి..

తాజా బొప్పాయి ఆకులను తీసుకుని.. బాగా కడిగి, ఆకులను చిన్న ముక్కలుగా కోసి నీటితో కలిపి గ్రైండ్ చేయండి.. ఆ తర్వాత వడపోసి తాగాలి..

ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే.. వైద్య నిపుణులను సంప్రదించిన మాత్రమే బొప్పాయి ఆకుల రసం తీసుకోవాలి.



## 4వ టెస్టులో 24 ఏళ్ల ప్లేయర్ అరంగేట్రం పక్కా..



మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో బుధవారం (జులై 23, 2025) నుంచి ప్రారంభం కానున్న ఇంగ్లాండ్, భారత్ మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్‌పై ఉత్కంఠ నెలకొంది. ఈ కీలక మ్యాచ్‌కు ముందు భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మీడియా సమావేశంలో పలు కీలక విషయాలను వెల్లడించారు. టీమిండియాలో అరంగేట్రం చేయబోయే ఆటగాడిపై, అలాగే గాయపడిన ఆటగాళ్ల పరిస్థితిపై నెలకొన్న సందిగ్ధతను తొలగించారు.

అంశుల్ కాంబోజ్ అరంగేట్రం దాదాపు ఖాయం..

టీమిండియా పేస్ బౌలింగ్ విభాగంలో గాయాల బెడద వెంటాడుతోంది. ఆకాష్ దీప్ గజ్జల్లో గాయం కారణంగా నాలుగో టెస్టుకు దూరమయ్యాడని గిల్ ధృవీకరించాడు. ఆకాష్ దీప్‌తో పాటు అర్ష్‌దీప్ సింగ్ కూడా చేతి గాయం కారణంగా నాలుగో టెస్టుకు అందుబాటులో లేడు. ఈ నేపథ్యంలో, 24 ఏళ్ల హర్యానా ఫాస్ట్ బౌలర్ అంశుల్ కాంబోజ్ అరంగేట్రం దాదాపు ఖాయమని గిల్ సంకేతాలిచ్చాడు. "అంశుల్ కాంబోజ్ అరంగేట్రానికి చాలా దగ్గరగా ఉన్నాడు. ప్రసిద్ కృష్ణ, అంశుల్ కాంబోజ్‌లలో రేపు ఎవరిని ఎంపిక చేయాలనేది చూద్దాం" అని గిల్ పేర్కొన్నాడు. అంశుల్ కాంబోజ్ నెట్స్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి కోచింగ్ సిబ్బందిని ఆకట్టుకున్నాడని తెలుస్తోంది.

రిషబ్ పంత్ వికెట్ కీపింగ్ బాధ్యతలు..

మూడో టెస్టులో వేలి గాయం కారణంగా వికెట్ కీపింగ్ బాధ్యతలను ధ్రువ్ జురెల్‌కు అప్పగించిన రిషబ్ పంత్, నాలుగో టెస్టులో వికెట్ కీపింగ్ బాధ్యతలను తిరిగి తీసుకోనున్నాడు. పంత్ పూర్తిగా కోలుకున్నాడని, వికెట్ కీపింగ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాడని గిల్ ధృవీకరించాడు. ఇది భారత జట్టుకు పెద్ద ఊరట.

కరుణ్ నాయర్‌కు మద్దతు..

సిరీస్‌లో పెద్దగా పరుగులు చేయలేకపోయిన కరుణ్ నాయర్‌కు శుభ్‌మన్ గిల్ మద్దతుగా నిలిచాడు. నాయర్ ఫామ్‌లోకి వస్తాడని తాను నమ్ముతున్నానని గిల్ చెప్పాడు. "అతను మొదటి మ్యాచ్‌లో తన నంబర్‌లో బ్యాటింగ్ చేయలేదు, మేం అతనితో మాట్లాడాం" అని గిల్ పేర్కొన్నాడు. అంటే కరుణ్ నాయర్‌ను జట్టులో కొనసాగించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

గాయాల బెడద, జట్టు కూర్పు..

ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి కూడా మోకాలి గాయం కారణంగా సిరీస్ నుంచి నిష్క్రమించాడు. దీంతో భారత్ కనీసం రెండు మార్పులతో బరిలోకి దిగనుంది. ఆకాష్ దీప్ స్థానంలో అంశుల్ కాంబోజ్/ప్రసిద్ కృష్ణ, నితీష్ రెడ్డి స్థానంలో మరో ఆల్‌రౌండర్ లేదా అదనపు బ్యాట్స్‌మెన్ ఆడించే అవకాశం ఉంది.

ప్రస్తుతం సిరీస్‌లో ఇంగ్లాండ్ 2-1 ఆధిక్యంలో ఉండగా, సిరీస్‌ను సమం చేయాలంటే టీమిండియా ఈ నాలుగో టెస్ట్‌లో తప్పక గెలవాలి. గాయాల సమస్యలు, కొత్త ఆటగాళ్ల అరంగేట్రంతో నాలుగో టెస్టు మరింత ఆసక్తికరంగా మారనుంది. వర్షం కూడా మ్యాచ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పటికీ, ఇరు జట్ల మధ్య హోరాహోరీ పోరు ఖాయంగా కనిపిస్తోంది.

## తండ్రి బౌలింగ్‌లో కళ్లు చెదిరే సిక్సర్ బాదిన కొడుకు..

క్రికెట్ ప్రపంచంలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. తండ్రీకొడుకులు ప్రత్యర్థులుగా తలపడటం, అందులోనూ కొడుకు తండ్రి బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాదడం షపగీజా క్రికెట్ లీగ్ 2025లో జరిగింది. ఆఫ్ఘనిస్తాన్ స్టార్ ఆల్‌రౌండర్ మహమ్మద్ నబీ కుమారుడు హసన్ ఐసాఖిల్, ఈ లీగ్‌లో తన తండ్రి బౌలింగ్‌లో అద్భుతమైన సిక్సర్ బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

తండ్రి నబీకి కొడుకు అదిరిపోయే స్వాగతం..!

జులై 22, 2025న కాబూల్‌లో జరిగిన షపగీజా క్రికెట్ లీగ్ 8వ మ్యాచ్‌లో అమో షార్క్, మిస్ ఐనక్ నైట్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో మిస్ ఐనక్ నైట్స్ తరపున మహమ్మద్ నబీ బరిలోకి దిగగా, అమో షార్క్ తరపున ఓపెనర్ బ్యాట్స్‌మెన్‌గా హసన్ ఐసాఖిల్ ఆడాడు.

మ్యాచ్ జరుగుతున్న తొమ్మిదో ఓవర్‌లో మహమ్మద్ నబీ బౌలింగ్ చేయడానికి వచ్చాడు. క్రీజ్‌లో ఉన్న హసన్ ఐసాఖిల్ తన తండ్రి వేసిన మొదటి బంతినే స్వీప్ చేసి లాంగ్-ఆన్ మీదుగా భారీ సిక్సర్‌గా మలిచాడు. ఈ షాట్ చూసిన నబీ ఒక్క క్షణం అవాక్కయ్యాడు. కామెంటేటర్లు కూడా "ఇది మీ తండ్రి బౌలింగ్ చేస్తున్నాడు, కొంచెం గౌరవం చూపించు!" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ సన్నివేశం క్రికెట్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది.

కేవలం సిక్సర్‌తోనే కాకుండా, హసన్ ఐసాఖిల్ ఈ మ్యాచ్‌లో అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. 36 బంతుల్లో 52 పరుగులు సాధించి, తన జట్టు స్కోరును పెంచడంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఇన్నింగ్స్‌లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. 18 ఏళ్ల హసన్, గతంలో 2024 అండర్-19 ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ తరపున ఆడి, తన ప్రతిభను చాటుకున్నాడు. దేశవాళీ క్రికెట్‌లో కూడా అతను అద్భుతమైన ప్రదర్శనలతో దృష్టిని ఆకర్షిస్తున్నాడు.

నబీ కల నెరవేరుతుందా?

మహమ్మద్ నబీ గతంలో తన కుమారుడు హసన్‌తో కలిసి ఆఫ్ఘనిస్తాన్ జట్టు తరపున ఆడాలని ఉందని పలు మార్లు తన ఆకాంక్షను వ్యక్తం చేశాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తర్వాత వన్డే క్రికెట్ నుంచి రిటైర్ అవ్వాలని మొదట అనుకున్నప్పటికీ, ఈ కోరికతోనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. హసన్ అద్భుతమైన ప్రదర్శనలతో జాతీయ జట్టులోకి త్వరలోనే అడుగు పెడతాడని, తండ్రీకొడుకులు కలిసి ఆఫ్ఘనిస్తాన్ తరపున ఆడే రోజు త్వరలోనే వస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

ఈ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో ఒక ప్రత్యేకమైన, మధురమైన క్షణంగా నిలిచిపోతుంది. తండ్రీకొడుకుల మధ్య మైదానంలో స్నేహపూర్వక పోటీ, అది కూడా ఇలాంటి అద్భుతమైన సిక్సర్‌తో ముగియడం అందరినీ అలరించింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..